# మత్తుపదార్థాలపై విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ జూన్ 27 హుజురాబాద్**

హుజూరాబాద్ మండల పరిధిలోని హుజురాబాద్ గర్ల్స్ హైస్కూల్ మరియు చెల్పూర్ హైస్కూల్ నందు ప్రస్తుతం కొందరు యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు బానిసై చెడు మార్గాన పయనిస్తున్న తరుణం లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ అలాం ఆదేశాల మేరకు హుజురాబాద్ టౌన్ సిఐ శ్రీ కరుణాకర్ విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఈ ఎస్ ఎస్ ఏ వై రైటింగ్ కండక్ట్ చేయడం జరిగింది .

ఇట్టి ఈ ఎస్ ఎస్ ఎ వై రైటింగ్లో హుజురాబాద్ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ నందు ఎల్ లక్ష్మీ ప్రసన్న కు ప్రతిమ బహుమతి, చెల్పూర్ హైస్కూల్ చదువుతున్న రాంపూర్ చెందిన గట్టు హరిణికి ద్వితీయ బహుమతి, చెల్పూర్ హైస్కూల్ నందు చదువుతున్న ఏదులాపురం శృతి కి తృతీయ బహుమతిని కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్ లో కరీంనగర్ కలెక్టర్ మరియు కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వగా శ్రీ కరుణాకర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హుజురాబాద్ వారిని అభినందించారు







# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్





**పుట్టపర్తి, జనసముద్రం న్యూస్,జూన్ 27 : -**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 5వ తేదీన కొత్తచెరువు లో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రిపర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా... గురువారం కొత్తచెరువు లోని జడ్పి బాలురు,బాలికల పాఠశాలలు,శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజి..లను ఎస్పీ వి.రత్న, జేసి అభిషేక్ కుమార్..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

జడ్పి బాలురు,బాలికల పాఠశాలలు,శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజి..లలోని తరగతి గదులు, ప్రాంగణంలోని మైదానంను పరిశీలించి సంబంధిత అధికారులకుపలు ఆదేశాలు,సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,డీఈవో కిష్టప్ప, పాఠశాల విద్యాశాఖ జేడీ సుబ్బారావు, ఎస్ ఎస్ ఏ పీవో దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఒంటిమిట్ట సమస్యలను నివేదించిన టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్ ,జూన్ 27:**

ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న సమస్యలు, ప్రస్తుతము జరగనున్న జడ్పిటిసి ఎన్నికలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి ని గురువారం రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు కలిశారు. వారుఆయనకుశాలువాకప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.

ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న సమస్యలను పూస గుచ్చినట్లు వారికి వివరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతము జరగనున్న జెడ్పిటిసి ఎన్నికల విషయమై వారితో సుదీర్ఘంగా చర్చించడంజరిగిందని,వారుఅదులకుసానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండల సీనియర్ నాయకుడు క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, రాజంపేట బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎంవి రమణ, చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డేవెంకటరమణ నాయుడు, పత్తి సుబ్బరాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బి రామదాసు, లక్ష్మీరెడ్డి నామాలవెంకటయ్యజిమౌలాలికొత్తపల్లిఆంజనేయులు , డాక్టర్ కృష్ణ, సురేష్, రాజు, జై సింహ రెడ్డి, మల్లేశ్వరి యాదవ్, రాజారెడ్డి, రోశయ్య, ఆలూరు వెంకటసుబ్బయ్య,ఆలూరునరసింహులు, ప్రతాపరెడ్డి, నరేష్,రమణ,వార్డ్నెంబర్రమణ, అనంతయ్య,సురేష్ కుమార్, రాజు, కత్తి ఐవరయ్య, రామ సుబ్బారెడ్డి, మాధవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకటసుబ్బయ్య, కొండమాచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదు శ్రీనివాసులు, కామరాజు,గిరీష్ కుమార్,లక్ష్మీరెడ్డివినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ చందుపట్ల అశ్విని వెంకట్ రెడ్డి దంపతులు








**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.27)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధి ఎన్ఎఫ్సీ నగర్ సీనియర్ సిటిజెన్ బిల్డింగ్ లో గురువారం రోజున నారాయణరెడ్డి ఇశ్వరమ్మ 50 వ పెండ్లిరోజు గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకల్లో నగర్ 1 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ చందుపట్ల అశ్విని వెంకటరెడ్డి దంపతులుపాల్గొనినారాయణరెడ్డిఈశ్వరమ్మదంపతులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ మూడవ వార్డ్ మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి మైపాల్ రెడ్డి,ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,బొక్క విష్ణువర్ధన్ రెడ్డి,జనగాంయాదగిరిరావుకాలనీఅధ్యక్షకార్యదర్శులు,సీనియర్ సిటిజన్ లు,వివిధ పార్టీ నాయకులు,మహిళలు కాలనీపెద్దలుతదితరులుపాల్గొని వివాహ వార్షికోత్సవ,శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఘనంగా ఆరంభమైన భద్రకాళి శాఖంబరి ఉత్సవాలు



**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 27: (కోహెడ ప్రసాదరావు)**

వరంగల్ పట్టణంలోని ప్రఖ్యాత భద్రకాళి ఆలయంలో శాకంబరీ నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పాడ్యమి మొదలు పౌర్ణమి వరకు జరిగే ఈ ఉత్సవాలలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ శేషు శర్మ గారి నేతృత్వం లో అర్చక బృందం తొలుత అంకురారోహణం, స్వస్తి పుణ్యాహవాచనం, గణపతి పూజ వంటి కార్యక్రమాలతో ఉత్సవాలను ఆరంభించారు. సహస్ర కళశాల ప్రతిష్ఠ జరిపి వేదొక్త పూజలు నిర్వహించారు. అనంతరం సహస్ర కళశాలతో అమ్మవారికి అభిషేకం గావించారు. పూజలు, అలంకరణ అనంతరం నివేదన గావించి, మహా హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వందలా ది మంది భక్తులు భద్రకాళీ శరణం మమ అన్న నినాదంతో ఆలయ ప్రాంతం మారుమ్రోగింది. భద్రకాళి ఆలయ ఆధ్వర్యంలో నడుస్తున్న వేద పాఠశాలలోని వేద పాఠశాల విద్యార్థులు అమ్మవారి ఉత్సవ పూజల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. ఆలయ పూజారులు, సిబ్బంది వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల పైన అందరూ అవగాహన కలిగి ఉండాలి యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 27**

లక్కడిపల్లి మండలంలో ఎంపీడీవో ఆఫీస్ నుంచి మారకద్రవ్యాలనిరోధకం పైన ప్రజలకు అవగాహన కలిగిస్తూ అన్ని శాఖల అధికారులు నినాదాలు చేసుకుంటూపాల్గొన్నారుమత్తుపదార్థాలు,మాదకద్రవ్యాలు , గంజాయి, గుట్కా ఆల్కహాలు ఇలాంటి వాటికి యువత దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు అలాగే ప్రతినిత్యం యోగాలో పాల్గొంటూ మానసిక ఆనందంతో పాటు శారీరకదారుఢ్యాన్ని పెంచుకోవాలని సూచించారు కాలేజీ యువత,స్కూల్ పిల్లలు, మా దగ్గర పైనముఖ్యంగాఅవగాహన కలిగి ఉండాలని

తెలియజేశారు మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డట్టయితే అదివ్యసనంగామారికుటుంబాలుఇచ్చిన అయిపోతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్, ఎంఈఓ, లక్కిరెడ్డిపల్లి లో ఉన్న ప్రైవేటు ప్రభుత్వ స్కూల్స్ యాజమాన్యం పిల్లలు, కాలేజీ యాజమాన్యం విద్యార్థులు ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిడిపిఓ,సూపర్వైజర్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు అందరూ ర్యాలీగా పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు




# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పట్టణ సీఐ ప్రభాకర్ రావు






**మాచర్ల జనసముద్రం న్యూస్ , జూన్ 27,**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణ సీఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ యువత మేలుకో, భవితను మలుచుకో డ్రగ్స్ ను వదులుకో, డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం అన్నారు. యువతకు సలహాలు సూచనలుచేశారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం. చెడు వ్యసనాలను వదిలేసి భావితరాలకు బంగారు బాటలు, వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్లపట్టణ ఎస్ఐ సంధ్యారాణి, వివిధ కళాశాలలకు చెందినవిద్యార్థినీ,విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# తెలంగాణ కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తున్న ఇందిరమ్మ ఇండ్లు.

**- పేదల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం.**
**- ఒక మోడల్ హౌస్‌నే సరిగా కట్టలేని ఈ రేవంత్ ప్రభుత్వం.. ఇక ప్రజలకు ఏమి కట్టి ఇస్తారు.**

**జనసముద్రం న్యూస్ జూన్ 27:**

మహబూబాద్ జిల్లా గార్ల మండలం ఎంపీడీవో కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదవాళ్ళకి డబల్ బెడ్ రూములు ఉచితంగా ఇవ్వడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల మోడల్గా ఎంపీడీవో కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో స్పెంకులు పెట్టి స్లాబు వేయడం ప్రజలను ఆశ్చర్యపరిచింది ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో ఇంటి స్లాబ్ లో పెంకులు పెట్టి స్లాబ్ వేయడం అనేది చాలా ఆశ్చర్యానికి గురి చేసింది

ఈరోజు ఇల్లందు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులతో కలిసి గార్ల ఎంపిడిఓకార్యాలయంలోనిఇందిరమ్మ ఇండ్ల నమూనాను పరిశీలించడం జరిగింది



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram